క్లుప్తంగా

నియామకం

కల్వకుర్తిరూరల్: పట్టణానికి చెందిన దుర్గయ్య సాగర్‌ను తాలుకా సదర సంఘం అధ్యక్షుడిగా ఏ కగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధితోపాటు కులస్తుల సమస్యల పరిష్కారానికి చేసిన సేవలను గుర్తించి ఎన్నుకోవడం ఆనందంగా ఉందన్నారు. సంఘం బలోపేతం కోసం ప్రతి సభ్యుడు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.

డీఎల్‌పీఓకు సన్మానం



తాడూరు: మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు డీఎల్‌పీఓ రామ్మోహన్‌ను గురువారం సన్మానించారు. ఉత్తమ డీఎల్‌పీఓగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకుని ఆయనను సన్మానించారు. డీఎల్‌పీఓగా గ్రామపంచాయతీలకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించి తమకు వృత్తిపై అంకితభావంతో ఉండే విధంగా ప్రతి సమావేశంలో కోరే వ్యక్తిగా కార్యదర్శులు ఆయనను అభినందించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

నాగర్‌కర్నూల్ క్రైం: మండల పరిధిలోని వనపట్ల శివారులో పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ విజయ్‌కుమార్ గురువారం తెలిపారు. వనపట్ల శివారులోని వ్యవసాయ పొలాల్లో జిల్లాలోని పలుప్రాంతాలకు చెందిన 9మంది పేకాట ఆడుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వారిని అరెస్టు చేసి రూ.14వేలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

తహసీల్దార్‌కు వినతి



పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో బేగబుడగ జంగాల వారికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని తహసీల్దార్ శ్రీనివాసులుకు ఆ సంఘం నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కృష్ణయ్య, మల్లికార్జున్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అచ్చంపేట రూరల్: పట్టణంలో నూతనంగా 33కేవీ లైన్ బిగిస్తుండటంతోపాటు ఇతర మరమ్మతుల కారణంగా శుక్రవారం మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టౌన్ -1 ఫీడర్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్, బస్టాండ్ ఏరియా, చౌటపల్లి రోడ్డు, లింగాల రోడ్డు, ఉట్లకోనేరు, వెంకటేశ్వరనగర్ కాలనీల పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

బస్టాండు ఆవరణలో అన్నదానం



కల్వకుర్తిరూరల్: ఆకలితో ఉన్న పేద ల ఆకలి తీర్చాలని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు రామకృష్ణ, లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు కల్మిచర్ల రమేశ్‌లు అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఆవరణలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో 300 మందికి దాత వెంకటేశ్ సహకారంతో అన్నదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి శ్రీధర్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కిషన్, తర్నికల్ శ్రీనివాస్, గోవిందు శ్రీను, భాస్కర్‌రెడ్డి, కృష్ణయ్య, కృష్ణ, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీచెన్నకేశవస్వామి కమిటీ ఏర్పాటు

అమ్రాబాద్: పదర మండలం రాయలగండి లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయ కమిటీని నూతనంగా ఏర్పాటు చేసినట్లు ఆ కమిటీ సలహాదారులు కల్ముల నాసరయ్య, గెంటెల చెన్నకిష్టయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా ఇమ్మిడి నరహరి, ఉపాధ్యక్షుడిగా ఎడ్ల ఆనంద్, చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి జక్క భీమయ్య, కార్యదర్శులుగా రామస్వామి, తిరుపతయ్య, కోశాధికారిగా చెన్నకేశవులతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

వీఆర్‌ఏల నూతన కమిటీ ఎన్నిక

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో వీఆర్‌ఏల నూతన మండల కమిటీని గురువారం ఎన్నుకున్నారు. మండల చైర్మన్‌గా వెంకటస్వామి, వైస్ చైర్మన్‌గా వెంకటేష్, ఎకరెటరీగా కురుమయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కోటేశ్వరి, లక్ష్మి, ఈశ్వరయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



పెద్దాపూర్ పాఠశాలలో మన ఊరు-మన బడి పనులను పరిశీలిస్తున్న డీఈఓ గోవిందరాజులు

- డీఈఓ గోవిందరాజులు
- మన ఊరు-మన బడిలో చేపడుతున్న పనుల పరిశీలన

ఉప్పునుంతల: మండలంలోని పెద్దాపూర్‌లో గతేడాది మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా మంజూరైన పనులను గురువారం డీఈఓ గోవిందరాజులు పరిశీలించారు. రూ. 10 లక్షలతో చేపట్టిన పాఠశాల భవనానికి మరమ్మతులు, ఇతర మౌళిక వసతులను ఆయన పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పెయింటింగ్, పర్నీచర్ తదితర పనులను త్వరితగతిన పూర్తిచేయించాలని ఎంఈఓకు సూచించారు. త్వరలోనే మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా కలెక్టర్, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు చేతులమీదుగా పాఠశాలను ప్రారంభించనున్నట్లు డీఈఓ తెలిపారు. ఆయనతో పాటు ఎంఈఓ రామారావు, పాఠశాల హెచ్‌ఎం శంకర్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు పాల్గొన్నారు.

లింగాల: మన ఊరు-మన బడి కింద మొదటి దశలో ఎంపికైన పాఠశాలల్లో త్వరిత గతిన పనులను పూర్తి చేయించాలని డీఈఓ గోవిందరాజులు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలను ఆదేశించారు. మన ఊరు-మన బడిలో ఎంపికైన మండలంలోని దత్తారం ప్రాథమిక పాఠశాలను గురువారం డీఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనులు నత్తనడకన కొనసాగడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. 10 రోజుల్లో పనులను పూర్తి చేయించి ప్రారంభానికి సిద్ధం చేయాలని హెచ్‌ఎం నస్రీన్ ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపికైన అన్ని పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యంతో పాటు కలరింగ్, మరుగు దొడ్లు, వంట గదులు, ప్రహరీ నిర్మాణం తదితర పనులను వెంటనే పూర్తి చేయించాలని సూచించారు. పనులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. అలాగే విద్యార్థుల సామర్థ్యాలను మరింత పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట సెక్టోరల్ అధికారి వెంకటయ్య, ఎంఈఓ రామారావు ఉన్నారు.

తెలకపల్లి: పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు విద్యార్థులు సంసిద్ధం కావాలని డీఈఓ గోవిందరాజులు అన్నారు. గురువారం మండల పరిధిలోని రాకొండలోని కస్తూర్బా బాలికల పాఠశాలను ఆకస్మికంగా ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. వివిధ పాఠ్యాంశాలలో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. ఆయన వెంట జిల్లా సెక్టోరియల్ అధికారి బి.వెంకటయ్య తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అల్పాహారం



విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేస్తున్న నాయకులు

కల్వకుర్తిరూరల్: మండలంలోని తోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. పదో తరగతి విద్యార్థులకు పాఠశాలలో ఉదయం 7 గంటల నుంచే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు వారికి సర్పంచ్ శ్రీలత సహకారంతో అల్పాహారాన్ని పరీక్షలు ప్రారంభమయ్యే వరకు అందిస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఉపసర్పంచ్ నరేశ్ గౌడ్ కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మందా రాజురెడ్డి, భాస్కర్, బాలకృష్ణ, సూరి తదితరులు పాల్గొన్నారు.

30 లీటర్ల సారా పట్టివేత

ఎంట్లవెల్లి: మండల పరిధిలోని ఎంగంపల్లితండాలో గురువారం 30 లీటర్ల సారా, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లుగా సీఐ ఎస్‌ఐ శంకర్ తెలిపారు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లుగా ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శంకర్, ఇబ్బంది చిన్నగౌడ్, మహేష్, నారియానాయక్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

మన్ననూర్: రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం సాయింత్రం అమ్రాబాద్ మండలంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. మిషన్ భగీరథ పథకంలో విధులు నిర్వహిస్తున్న సలేశ్వరం రోజు మాదిరిగానే అమ్రాబాద్‌లో విధులు ముగించుకుని సొంత గ్రామం మన్ననూర్‌కు బైక్‌పై వస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు గ్రామంలోని అంబేద్కర్ కాలనీ వద్ద రోడ్డుపై ఉన్న స్పీడ్ బ్రేకర్ వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డుపై కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

బడ్జెట్‌లో విద్యారంగంపై నిర్లక్ష్యం



కొల్లాపూర్: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో విద్యారంగంపై నిర్లక్ష్యం చూపించారని బీఆర్‌ఎస్ నాయకులు డి.శేఖర్ ఆరోపించారు. గురువారం ఆయన స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశమయ్యారు. గత బడ్జెట్‌లో విద్యారంగానికి 2.64 శాతం నిధులు కేటాయిస్తే, ఈసారి 2.50 శాతానికి కుదించిందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి క్రమంగా విద్యారంగానికి నిధులు తగ్గిస్తూ వస్తోందన్నారు. కార్పొరేట్ విద్యావ్యవస్థకు మేలు చేకూర్చేందుకే మోదీ సర్కారు నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న కేంద్ర విద్యాసంస్థలకు కేవలం రూ.39 కోట్లు మాత్రమే కేటాయించడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు రవి, చరణ్, సాయికుమార్, పుష్పవతి, పూజ, మహేష్, బయ్యన్న, ప్రతాప్, వేణుగోపాల్ తదితరులున్నారు.

అక్రమ బదిలీలను అరికట్టాలి



కొల్లాపూర్ రూరల్: అక్రమ బదిలీలను అరికట్టాలని ఎస్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఐదేళ్లకు పైగా బదిలీలకు నోచుకోని ఉపాధ్యాయులు సతమతమవుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు ప్రమోషన్లకు పచ్చజెండా ఊపడం సుభపరిణామమని అన్నారు. గురువారం మండల పరిధిలోని కుడికిల్ల, నార్లపూర్, మొలచింతలపల్లి, ఎల్లూరు గ్రామాలలోని ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించి శాసనమండలి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పాఠశాలలో స్కావెంజర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. జీఓ 317 ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు జీరో సర్వీసు కల్పించి బదిలీలలో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మురళి, ఈశ్వరయ్య, మండల అధ్యక్షుడు వరప్రసాద్, మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



మన్ననూర్: అమ్రాబాద్ మండలం మాచారంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, యజ్ఞాలు, జలాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఆలయం, విగ్రహాలు, కార్య నిర్వాహక దాత కాంట్రాక్టర్ జలంధర్ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ధ్వజ స్తంభానికి జలాభిషేకం చేశారు. ఈ క్రమంలో మహిళలు గొబ్బెమ్మలు, కోలాటం వేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం చేశారు.

వరి పంటల పరిశీలన



వెల్దండ: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో రైతులు సాగుచేసిన వరిపంటలకు సోకుతున్న చీడపీడల నుంచి రైతులు పంటలను కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి మంజుల పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని చొక్కన్నపల్లి, కంటోనిపల్లి, గుండాల, కొట్ర తదితర గ్రామాల్లోని వరిపంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ మంజుల మాట్లాడుతూ వరిపంట ప్రస్తుతం 30నుంచి 35రోజుల దశలో ఉందన్నారు. వరి పంటలో కాండం తొలిచూ పురుగు, అగ్గి తెగుల ఉదృతి అధికంగా ఉందన్నారు.పంటలకు సోకుతున్న తెగుళ్లను పరిశీలించి రైతులు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఆయా గ్రామాల ఏఈఓలు, రైతులు తదితరులు ఉన్నారు.

శంకర్‌జీ చిత్రపటానికి నివాళి

మన్ననూర్: అమ్రాబాద్ బీజేపీ మండల అధ్యక్షుడు మంగళగిరి శంకర్‌జీ వర్ధంతి సభను సర్పంచ్ నేనావత్ శ్రీరాం అధ్యక్షతన ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ మేరకు శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారిలోని బీజేపీ జెండా వద్ద ఆయన చిత్ర పటం ఉంచి నాయకులు పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగరాజు, ఎస్టీ సెల్ జాతీయ నాయకుడు మంగ్యానాయక్, ఎంపీటీసీ శ్రీనివాసులు, బాలాజీ, డాక్టర్ సురేష్, రేణయ్య, సత్యనారాయణ, నరేష్, గోలి రాజు, రమేష్, శేఖర్, సతీష్, చంద్రమౌళి, బాలకృష్ణ, శ్రీనివాసులు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



పేదల ఆరోగ్యానికి పెద్దపీట



కల్వకుర్తిరూరల్: పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా శాసనమండలి సభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జీడిపల్లితండాకు చెందిన శ్రీనునాయక్‌కు రూ.లక్ష సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు అశోక్‌రెడ్డి సురేందర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలని ఆశావర్కర్ల ధర్నా



తాడూరులో వినతిపత్రం ఇస్తున్న ఆశాకార్యకర్తలు



ఆసుపత్రి వైద్యురాలికి వినతిపత్రం అందజేస్తున్న ఆశాకార్యకర్తలు

తాడూరు: కనీస వేతనం పెంచాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న మాట్లాడుతూ రాష్ట్రంలో ఈనెల 3 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని, ఈ సమావేశాల్లో ఆశా కార్యకర్తల సమస్యలపై చర్చించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. అదే విధంగా ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని రిటైర్‌మెంట్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ అభిరాంకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు సుజాత, పద్మజ, వెంకటేశ్వరమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆశాకార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ ఆశాకార్యకర్తలకు గ్రామాలలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి పలు సర్వేలు చేయిస్తూ వారిచే వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు. కావున వారికి అదనంగా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సునిత, చంద్రకళ, గౌరమ్మ, మల్లేశ్వరి, లక్ష్మీ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి: ఫిబ్రవరిలో నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లో ఆశా కార్యకర్తల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గురువారం మండలంలోని పాలెం పీహెచ్‌సీ వద్ద ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించి వైద్యాధికారి ఆలోచనకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పాదిల రామయ్య, ఆశలు జయమ్మ, వరలక్ష్మి, షమీం, పార్వతి, విజయలీల పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట గురువారం ఆశ కార్యకర్తలు ఆస్పత్రి ఎదుట ధర్నా చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా నాయకులు ఈశ్వర్ ఆధ్వర్యంలో డా.చంద్రశేకర్‌కు వినతిపత్రం ఇచ్చారు.

వెల్దండ: ఆశా వర్కర్లకు కనీసం వేతనం అందించాలని డిమాండ్ చేస్తు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం వెల్దండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రా కార్యాలయంలో ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ఆశావర్కర్లు స్వప్న, యాదమ్మ, లక్ష్మమ్మ, జంగమ్మ, సంతోష, లక్ష్మమ్మ, పద్మ ఉన్నారు.

లింగాల: మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఎదుట ఆశ వర్కర్లు గురువారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో హరిత, జ్యోతి, ఇందిర, కల్పన, విజయలక్ష్మి, రోజ, లీలావతి పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మించాలని ధర్నా



ధర్నా చేస్తున్న సర్పంచ్, గ్రామస్తులు

వెల్దండ: మండల పరిధిలోని తిమ్మినోనిపల్లికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గురువారం కొట్రగేట్ వద్ద హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించాలని ప్రజాప్రతినిధులను కోరుతున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ గ్రామానికి రోడ్డును ఎందుకు ఇవ్వలేదన్నారు. తాము ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి వర్గానికి చెందిన సర్పంచ్‌గా ఉండడంతోనే మా గ్రామానికి ఎమ్మెల్యే రోడ్డు మంజూరుకు అనుమతి ఇవ్వలేదని ఆరోపించారు. తమ గ్రామానికి బీటీ రోడ్డును మంజూరు చేసిన వెంటనే పదవికి రాజీనామా చేస్తామన్నారు. వర్గపోరుతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ వివక్షత చూపడంతోనే ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేసి శంకుస్థాపనకు భూమిపూజ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. అనంతరం కల్వకుర్తి సీఐ సైదులు నచ్చజెప్పడంతో గ్రామస్తులు ధర్నాను విరమించుకున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిన్ననాయక్, నాయకులు రాజు, హరికిషన్‌నాయక్, గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

అట్టహాసంగా కబడ్డీ పోటీలు



పెద్దపల్లిలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

తెలకపల్లి: మండల పరిధిలోని పెద్దపల్లిలో శ్రీ బుగ్గ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ అనసూయ, ఉపసర్పంచ్ మారేడు జయరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఏడాది గ్రామంలో పలు క్రీడా పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ క్రీడలతో మానసిక ప్రశాంతతో పాటు సోదరభావం, స్నేహభావం పెంపొందడమే కాకుండా మానసిక ఉల్లాసం, శారీరక ధారుఢ్యంతో పాటు ఆరోగ్యం లభిస్తుందన్నారు. క్రీడాకారులకు భోజన వసతి ఉపాధ్యాయులు పెరుమాండ్ల నర్సింహులు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అనసూయ, సింగిల్ విండో డైరెక్టర్ లింగస్వామి, సత్యం, మధన్‌మోహన్ గౌడ్, వీరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భాషా పండితుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

కొల్లాపూర్: భాషా పండితుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కోరారు. భాషా పండితుల సంఘం రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వ తరగతి విద్యార్థులకు భాషా పండితులు విద్యాబోధన నిలిపివేశారు. 2017 తెలుగు మహాసభల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ భాషా పండితులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపర్చాలని వారు కోరారు. ఈమేరకు పాఠశాలల హెచ్‌ఎంలకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమాల్లో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ప్రతినిధులు వేదార్థం మధుసూదన్‌శర్మ, గూడెల్లి శీనయ్య, శ్రీదేవి, కృష్ణకుమారి, వరలక్ష్మీ పాల్గొన్నారు.

లింగాల: తమ డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర పండిత పీఈటీ జేఏసీ పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పండిత పీఈటీలు 9, 10 తరగతులకు బోధన నిలిపి వేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం హెచ్‌ఎం శేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పండితులు ఎండీ అస్రఫ్, రవికుమార్, పీఈటీలు పాల్గొన్నారు.

బీఎస్పీ నాయకుల అరెస్టు



అచ్చంపేట రూరల్: బహుజన సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి, రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు దిష్టిబొమ్మను గురువారం అచ్చంపేటలో దహనం చేశారు. అనంతరం అంబేడ్కర్ చౌరస్తాలో బీఎస్పీ నాయకుడు నాగార్జున ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. గువ్వల బాలరాజుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు అక్కడికి వచ్చి బీఎస్పీ నాయకులను అరెస్టు చేసి అచ్చంపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు చేసే క్రమంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. బలవంతంగా పోలీసులు అరెస్టు చేయడం తగదని, సాయంత్రం అయినప్పటికీ అరెస్టు చేసిన వారికి భోజన ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. షుగర్, బీపీ ఉన్న వారు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు యోసేఫ్, శ్రీనివాసులు, నాగన్న, రాంచందర్, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ భవన నిర్మాణానికి రూ.లక్ష సాయం

కందనూలు: జిల్లా కేంద్రానికి చెందిన సామాజిక, విద్యావేత్త, రిటైర్డ్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ చింతలపల్లి భాస్కర్‌రావు నాగర్ కర్నూల్‌లో రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణానికి రూ.లక్ష ఆర్థిక సాయాన్ని గురువారం జిల్లా కేంద్రంలో సొసైటీ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తం కృత్రిమంగా తయారు చేయడం కష్టమని, యువత రక్తదానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని, రక్తదానం మహాదానమని, రెడ్ క్రాస్ సొసైటీ సేవలు సమాజానికి చాలా ఉపయోగమని అన్నారు. కార్యక్రమంలో రమేష్ రెడ్డి, షఫీయోద్దీన్, యాదగిరి రావు, ఫిజిక్స్ అరుణ్ కుమార్, అల్తాఫ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం



కొల్లాపూర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో సీపీఎం నాయకులు దహనం చేశారు. బడ్జెట్ పూర్తిగా ప్రజావ్యతిరేకంగా ఉందని వారు ఆరోపించారు. ఇది తిరోగమన బడ్జెట్ అని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు, కార్యక్రమంలో సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు, నాయకులు నర్సింహ, శివవర్మ, బాలపీరు, సలీమ్, ముంతాజ్ అలీ, శ్రీను తదితరులున్నారు.


పెంట్లవెల్లి: మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు హనుమంతు, ఎల్లగౌడ్, వసంత, బాలరాజు, రాముడు పాల్గొన్నారు.

పంచాయతీ నిధుల చెల్లింపులపై వివరాల సేకరణ



కొల్లాపూర్: మండలంలోని గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి సంబంధించిన వివరాలను గురువారం మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచర నాయకులు సేకరించారు. మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు ఇమ్మిడిశెట్టి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ మేకల నాగరాజుల నేతృత్వంలో పలువురు నాయకులు గురువారం ఎంపీడీఓ కార్యాలయానికి విచ్చేశారు. గ్రామపంచాయతీలకు సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు కంప్యూటర్ ఆపరేటర్ సునీల్ సింగ్ ఖాతాలో జమ అయ్యాయని వారు ఆరోపించారు. 13 గ్రామ పంచాయితీలకు సంబంధించి రూ. 18 లక్షలకు పైగా నిధులు కంప్యూటర్ ఆపరేటర్ ఖాతాలో జమ అయ్యాయన్నారు. బ్యాంకు లావాదేవీల పత్రాలను ఎంపీఓకు చూపించారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని వారు అధికారులను కోరారు. పలువురు సర్పంచ్‌లు తీర్మానాలు ఇవ్వకుండానే డబ్బులు డ్రా చేశారని ఆరోపించారు. ఈ విషయంపై సునీల్‌సింగ్ మాట్లాడుతూ సాంకేతిక కారణాలతో తన ఖాతాకు డబ్బులు బదిలీ చేసి వెంటనే సర్పంచ్‌లు, సెక్రటరీల ఖాతాల్లో జమచేశామని వివరించారు. అయితే దీనిపై ఎంపీడీఓ శ్రీనివాసులును వివరణ కోరగా తనకు ఈ విషయం తెలియదని, గ్రామపంచాయతీల నిధుల వ్యవహారాలు ఎంపీఓ మనోహర్ పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. మనోహర్‌తో మాట్లాడగా దీనిపై విచారణ జరుపుతున్నట్లు వెల్లడించారు.

ముమ్మరంగా కంటి వెలుగు పరీక్షలు



తాడూరు: మండల కేంద్రంతో పాటు ఐతోల్‌లో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుంది. రెండు పరీక్షా కేంద్రాల్లో 340 మందికి పరీక్షలు నిర్వహించగా 37 మందికి అద్దాలు, 20 మందికి అద్దాలు ఆర్డర్‌తోపాటు 11 మందిని ఆపరేషన్ అవసరం ఉన్నట్లుగా గుర్తించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ మేరకు డీఎల్‌పీఓ రామ్మోహన్ కంటి పరీక్షలు చేయించుకున్నారు.

కొల్లాపూర్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీహెచ్‌సీ వైద్యుడు చంద్రశేఖర్ సూచించారు. గురువారం పట్టణంలోని గాంధీ హైస్కూల్‌లో కంటి వెలుగు శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని వార్డు కౌన్సిలర్ డాక్టర్ రాముడుయాదవ్ ప్రారంభించారు. డాక్టర్ సాయిరాంగౌడ్, ఆప్తాలమిస్టు కుష్మా, హెల్త్ సూపర్‌వైజర్ రమేష్, డీఓపీ గోవర్ధన్, ఏఎన్‌ఎం వసుంధర, స్పెషల్ ఆఫీసర్ భగవాన్‌యాదవ్ పర్యవేక్షించారు.